సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 20, జనవరి 2025 పేజీలు - 8



# నేడు ప్రజావాణి రద్దు

### కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ ః ప్రతి సోమవారం ప్రజా సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేడు తేది.20.01.2025న రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులందరూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు వంటి సంక్షేమ పథకాలు అమలుకు అధికారులు సర్వే కార్యక్రమాలలో ఉన్నందున ప్రజావాణిని రద్దు చేసినట్లు వివరించారు.

### నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు

# డబుల్‌రోడ్లు సాగు, తాగు నీరు అందించడమే నా ధ్యేయం

**– రూ.73 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన – హౌసింగ్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాల కల్పన**

**– రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్‌రోడ్లు,సాగు, తాగునీరు అందించడమే తన ధ్యేయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజక వర్గంలోవిస్తృతంగా పర్యటించిన ఆయన మొదటగా పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్ట వద్ద గల హౌసింగ్ కాలనీ పక్కన గల స్థలంలో రూ.14 కోట్లతో నిర్మించనున్న ఐటిఐ భవ న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం హౌసింగ్ కాలనీని పరిశీలించి అన్ని బ్లాకుల పనులు పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి ఉత్తమ్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు.హౌసింగ్ కాలనీ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో రూ.26కోట్లతో లింగగిరి నుండి కల్మల్‌చెర్వు వరకు,రూ.23కోట్లతో అమరవర ం నుండి అలింగా పురం వరకు నిర్మించనున్న డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం మఠంపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామంలో చౌటపల్లి నుండి మేళ్లచుర్వు వరకు రూ.10కోట్లతో నిర్మించనున్న డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆదర్శకాలనీగా హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీని తీర్చిదిద్దుతానని, కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. పాలకవీడు మండలంలో 5560 ఎకరాలకు సాగురు అందించడం కోసం రూ.120కోట్లతో జరుగుతున్న లిఫ్ట్ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో చదువుకున్న యువత కోసం రూ.40 కోట్లతో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ పనులు మొదలుపెట్టామని,రూ.14 కోట్లతో బేసిక్ ఐటికి బిల్డింగ్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగింద న్నారు. దీనివలన ఎంతో మంది యువత ఉద్యోగాలు పొందుతారన్నారు. విద్యా,వైద్యం, విద్యుత్ వంటి రంగాల్లో ముందుకు పోతున్నామని నియోజక వర్గాన్ని రాష్ట్రంలో ఒకటవ స్థానంలో నిలుపుతానని మంత్రి తెలిపారు.



నియోజకవర్గంలో ఎక్కడ కూడా సింగిల్ రోడ్డు ఉండకూడదని అన్ని డబుల్‌రోడ్లుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్‌పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తా మన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతుభరోసా పథకాలకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని లబ్ధిదారుల జాబితానుఈ నెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభల్లో ప్రదర్శిస్తారని జాబితాలో పేరు లేనియెడల ఆందోళ న చెందాల్సిన అవసరం లేదని గ్రామసభలో దరఖాస్తులు అందచేయవచ్చని కలెక్టర్ తెలిపారు.అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి రేషన్‌కార్డులు అందచేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకంలో భూములు లేని కూలీలు ఉపాధి పథకంలో కనీసం 20రోజుల పాటు పనికి వెళ్లినవారే అర్హులని కలెక్టర్ తెలిపారు. ఈనెల 26 నుండి 4 పథకాలు అమలుపరుస్తామని పేర్కొన్నారు.గ్రామసభలలో ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ సీతారామయ్య, డిఈ,ఏఈ, ఆర్డీవో శ్రీనివాసులు,తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పథకాలపై విచారణ చేసిన జాబితాల పరిశీలన

# సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు పథకాలపై విచారణ చేసిన జాబితాలను,ఏ విధంగా విచారణ చేస్తున్నారనే విషయాలను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలకు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా అవగాహన కల్పించాలని, సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సర్వే అధికారులకు సూచించారు. రైతు భరోసాకు వ్యవసాయ యోగ్యం కానటువంటి భూములను కేటగిరీల వారిగా గుర్తించి అట్టి జాబితాను అభ్యంతరముల కొరకు గ్రామ సభలలో ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించిన తర్వాతనే తదుపరి చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 20 రోజులు పని దినములు కలిగి వచ్చిన జాబితాలపై భూమిలేని నిరుపేదలకు ఇట్టి పథకమును వర్తింపజేయుటకు విచారణ చేసిన జాబితాను గ్రామసభల యందు చదివిన అనంతరం ప్రభుత్వానికి నివేదించాలని, కొత్త రేషన్ కార్డులు జారీ చేయుటలో సామాజిక, ఆర్థిక, కుల, గణన

మిగతా 2లో

# దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**– రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



పాలకవీడు,మేజర్‌న్యూస్ః ఈ నెల 23,24,25 తేదీలో మండలంలోని జాన్‌పహడ్‌దర్గాలో నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని భద్రతా జాగ్రత్తలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆదివారం జాన్‌పహడ్ దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను మంత్రి ఉత్తమ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ జాన్‌పహడ్ దర్గాకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుండి హిందూవులు, ముస్లింలు లక్షలాది మంది వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారని, గతంలో జాన్‌పహడ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు కూడా ఉర్సు ఉత్సవాలకు అభివృద్ధి కొరకు రూ.కోటి 30లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. జాన్‌పహడ్‌కు సబ్‌స్టేషన్, రోడ్లు, నీటి వసతి, త్వరలో ఫ్యాసింజర్ రైలు నడిచే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జాన్‌పహడ్ లిఫ్టుకు రూ.175 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, దీని ద్వారా 5650 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ లిఫ్ట్ నిర్మాణం కొరకు 34 ఎకరాల భూసేకరణ పూర్తయిందని, రెండుకోట్ల 59 లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ లిఫ్ట్ ద్వారా జాన్‌పహడ్, కోమటి గూడెం చెరువు,చెరువుతండా, అలింగాపురం, రాఘవాపురం, లింగపాడు తండా గ్రామాలకు నీటి వసతి కల్పించడం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.బెట్టెతండా లిఫ్ట్ కొరకు భూసేకరణ

మిగతా 2లో

సూర్య


## నెల్లికంటి పార్వతమ్మకు

# నివాళులర్పించిన బీసీ సంఘం నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎల్లగ గూడెం గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్ట్ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాదవ్ మాతృమూర్తి పార్వతమ్మ ఈ నెల 15న మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీసీ సంఘం నాయకులు ఆదివారం నెల్లికంటి సత్యం నివాసంకు వెళ్లి పార్వతమ్మ చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించినారు. అనంతరం సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలి స్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వీరమళ్ళ లింగయ్య గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఘనం నర్సింహ కురుమ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపాటి వెంకన్న బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి క్రిష్ణ, పెంబల శంకర్ పాల్గొన్నారు.

## పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : పీసీసీ ప్రధాన కార్యదర్శి భువనగిరి పట్టణ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు యువనాయకుడు ఇల్యాస్ మొహమ్మద్, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, కుంభం కీర్తి రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్, పీసీసీ డెలిగేట్ తంగెళ్ల పల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించినారు. ప్రమోద్‌ను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

కోసం జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపాల్సిందిగా ఎన్నెస్పీ ఎస్ఈ రమేష్‌కు మంత్రి ఆదేశించారు. బెట్టెతండా,జాన్‌పహడ్ లిఫ్టులు ఎండాకాలంలో పూర్తి కావాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెక్‌డ్యాంలు కట్టేటప్పుడు దిగువ ప్రాంతంలో కట్టే విధంగా చూడాలని ఇంజనీర్లకు సూచించారు. మండలం నిరంతర అభివృద్ధి జరుగుతుందన్నారు. రేషన్‌కార్డుల పక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల జాబితాలో పేరు లేకపోయిన ఈ నెల 21 నుండి జరిగే గ్రామసభల్లో తమ దరఖాస్తులను అందచేయవచ్చన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్‌కార్డులను మరచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 40 లక్షల మందికి సౌకర్యం కలిగేలా రేషన్‌కార్డులు అందిస్తున్న కార్యక్రమం ఈ నెల 26న మొదలై అర్హులైన చివరి వ్యక్తి వరకు రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. 90లక్షల రేషన్‌కార్డుల ద్వారా రెండుకోట్ల 81లక్షల మందికి ఆరు కేజీల చొప్పున బియ్యం అందించామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క క్యాబినేట్ మంత్రులతో చర్చించి దేశచరిత్రలోనే నిలిచిపోయేటట్టుగా అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ వక్ఫ్‌బోర్డు నిధులు రూ.30లక్షల చెక్కును దర్గా సిబ్బందికి అందచేశారు. కార్యక్రమంలో డిటిడివో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శంకర్, మిషన్‌భగీరథ అధికారులు శ్రీనివాస్,ఆర్డీవో శ్రీనివాసులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్యాస్ పైపు లైన్ పోను మిగిలిన భూమికి రక్షణ కల్పించి న్యాయం చేయండి

**- రైతు బోయ లింగస్వామీ**

**- అధికారులను తప్పుదోవ పట్టించిన బిపిసీయల్ కంపెనీ...?**

**- బిపిసిఎల్ కంపెని నుంచి నష్టపరిహారం ఇప్పించాలని వేడుకోలు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్యాస్ పైపు లైన్ పోను మిగిలిన భూమికి రక్షణ కల్పించి న్యాయం చేయండి ఓ యువ రైతు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బోయ లింగస్వామీ ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా బిపిసియల్ కంపెనీ మునుగోడు తహశీల్దారు, ఎస్.ఐ., సి.ఐలను తప్పుదోవ పట్టించి నాన ఇబ్బందులకు గురి చేశారని అవేదన వ్యక్తం చేశారు. మా అమ్మగారైన బోయ లక్ష్మమ్మ భర్త గోపాల్‌కి కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.292లో ఎ.1-20 గుంటల భూమి కలదని, ఇట్టి భూమిలో నుండి బిపిసిఎల్ గ్యాస్ పైప్‌లైన్ వేయుటకు మాకు నోటీసు జారీచేసి నిరక్ష్యరాసురాలైన మా అమ్మతో సంతకం చేయించుకున్నారన్నారు.అందుకు పైప్ లైన్ పోయే భూమిని 10 ఫీట్ల వరకు నేను ఫ్రీగా ఇస్తానని కంపెనీ వాళ్ళకు తెలిపానని తెలిపారు. కానీ పైప్ లైన్‌కు ఇరువైపుల 60 ఫీట్లు వరకు ఎలాంటి పనులు చేసుకోవద్దని కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. బిపిసియల్ కంపెనీ వాళ్ళను ప్రశ్నించినందుకు నన్ను అన్యాయంగా నన్ను నా కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ లో ఉంచి అక్రమంగా పైపు లైన్ వేశారని వాపోయారు. భూసేకరణ చట్టంలో పెట్రోలియం పైప్ లైన్‌కు భూసేకరణ అనేది ఏ చట్టంలో ఉన్నదని ప్రశ్నించారు. చట్టప్రకారం ఈ పైప్‌లైన్ కంపెనీ రైతులందరిని మోసం చేస్తూ మార్కెట్ రేటు ప్రకారం రైతులకు 4రెట్లు చేసి ఇవ్వకుండానే పైపు లైన్ వేశారని ఇట్టి విషయంపై పూర్తి విచారణ జరిపి, రైతులందరికి సరైన నష్టపరిహారం చేకూరే విధంగా చేయాలన్నారు. పైప్‌లైన్ సిబ్బందికి ఏ ప్రాతిపదికన మునుగోడు మండల తహసిల్దార్ పోలీస్ రక్షణ ఇచ్చారో తెలుపాలని కోరారు. తక్షిణమే ప్రభుత్వం స్పందించి ఏం చేయాలని లేని పక్షంలో హైకోర్టు సుప్రీంకోర్టులో పిల్లు దాఖలు చేసి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తానని అన్నారు.

# పెద్ద పల్గు తండాలో ఉచిత వైద్య శిబిరం

**- డాక్టర్ చావా రాజ్ కుమార్**

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రి శ్రీ ఆర్కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 116వ ఉచిత మెగా వైద్య శిబిరంను బీబీనగర్ మండలంలోని పెద్ద పలుగు తండాలో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్వచ్ఛందంగా గ్రామ ప్రజలు బానోతు లక్ష్మణ్, బానోతు శ్రీను, మరియు బానోతు శివరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు గ్రామ ప్రజలకు వివిధ రకాలైన దీర్ఘకాలిక సమస్యలను గురించి డాక్టర్ చావా రాజ్ కుమార్ వివరించారు. అదేవిధంగా గ్రామాలలో ప్రజలకు ఉన్న ఆరోగ్యం పట్ల ఉన్న వివిధ రకాలైన అపనమ్మకాలను గురించి వారికి క్లుప్తంగా వివరించారు. మరియు గ్రామాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామం పట్ల శ్రద్ధ వహించి ఇటువంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు డాక్టర్ చావా రాజ్ కుమార్ క్యాంప్ ఆర్గనైజ్ చేసిన లక్ష్మణ్ శివరాం మరియు శ్రేణులను అభినందించారు. తదనంతరం గ్రామ ప్రజలకు బిపి, షుగర్, బిఎండి, న్యూరోపతి



మొదలగు పరీక్షలు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలపై

# విచారణ చేసిన జాబితాల పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా వచ్చిన జాబితాలలోని పేర్లను విచారణ చేయాలని, మీసేవ ద్వారా వచ్చిన కుటుంబ సభ్యుల నమోదులపై కూడా విచారణ చేయాలని, ప్రజా పాలన సభల యందు ఇచ్చిన దరఖాస్తుల న్నింటిని విచారణ చేయాలని, ఇంకా ఎవరైనా అర్హత కలిగి ఉండి రేషన్ కార్డు గురించి దరఖాస్తు చేయాలనుకున్నట్లయితే గ్రామ సభల యందు, మండల కేంద్రంలో ఏర్పాటు చేయబడిన ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందిరమ్మ ఇండ్ల కొరకు అర్హత కలిగి జాబితాలో పేరు లేనట్లయితే వారు కూడా గ్రామసభల యందు, ప్రజాపాలన సేవా కేంద్రాల యందు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 73, 145 లలో లేఅవుట్, వ్యవసాయ యోగ్యం కానటువంటి భూములను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణ అధికారి జానయ్య, పంచాయతీ కార్యదర్శి శర్మ, ఆర్ఐలు, సర్వే టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందచేత

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకోగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సహకారంతో ఒకే కుటుంబానికి చెందిన కోటరాజు, కోట నాగలక్ష్మికి మంజూరైన చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా ఆదివారం లబ్ధిదారులకు అందచేశారు. కోట రాజుకు 54,000 వేలు, కోట నాగలక్ష్మికి 19,000 వేలు, మొత్తం 73 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, పట్టణ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట నగేష్, అంబటి విజయ్ కుమార్, మెంట నర్సింహ, అన్నెపు మల్లేష్, కూరెళ్ల శ్రీరామ్, గుండు శ్రీను, బీసు శ్రవణ్, అన్నెపు సతీష్, వంగరి రాములు, పల్లె భిక్షం, పసునూరి రమేష్, మెంట యాదగిరి, మడిపడిగ సాయి కృష్ణ, బుషిపాక నరేష్, కూరెళ్ల పక్కిర్, గాజుల మహేష్, యాలపట్ల సతీష్, దేశపాక వెంకటయ్య, కోట రమేష్, కొణతం రాములు, గొలుసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి



మద్రిగూడ, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి చెందిన సంఘటన మద్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లోయపల్లి గ్రామానికి చెందిన బూడిద రాములు ద్విచక్ర వాహనంపై లోయపల్లి నుండి వడ్డేపల్లికి వెళు తుండగా మార్గమధ్యలో రాంరెడ్డిపల్లి మూల మలుపు వద్ద అదుపుతప్పి కిందపడి మరణించి నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

## అసమర్ధ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

### కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, మేజర్‌న్యూస్ : మాయ మాటలతో ప్రజలను మోసం చేసి అమలకు నోచుకోని హామీలను ఇచ్చిన అసమర్ధ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం దుర్గా పురంలోని ఆయన నివాసంలో కోదాడ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్యక్షతన జరిగిన పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న పార్టీ టిఆర్ఎస్ దేనిని, మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కెసిఆర్ చేసి చూపించారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేస్తా మన్నారు.కాంగ్రెస్ నాయకులు మరల తాము అధికారంలోకి రాలేమని పై నుంచి కింది స్థాయి వరకు ఎవరికి తోచినంత వారు దోచుకుంటున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి సాగిస్తున్న పాలనను గడపగడపకు తీసుకువెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. పోరాటాలు బిఆర్ఎస్‌కు కొత్తేమీ కాదని, పోలీస్ కేసులకు భయపడేది లేదన్నారు. మరలా పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మేదర లలిత, మామిడి రామారావు, కోఆప్షన్ సభ్యులు సాధిక్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, సంపేట ఉపేందర్, కర్ల సుందర్ బాబు, కాసాని మల్లయ్య, ఇమ్రాన్ ఖాన్, బత్తుల ఉపేందర్, చీమ శ్రీను, అబ్దుల్ రహీం, అబ్బు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం స్మశాన వాటికకు 150 ట్రిపుల మొరం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గౌడ సంఘం స్మశాన వాటికకు 150 ట్రిప్పుల మొరంను ఆదివారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తన స్వంత ఖర్చులతో పోయించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బూడిద మల్లయ్య గౌడ్, బండపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండపల్లి యాదగిరి, బండ్లపల్లి సాగర్, మొగుళ్ళ శ్రీరాములు,బండపల్లి లింగయ్య, అండెం భిక్షం,పూజల సైదులు, సమ్మేటి వెంకటేష్,బండపల్లి చందు,బండపల్లి దశరథ, భూపతి వెంకన్న,బండపల్లి మహేష్, జలంధర్,మొగుళ్ళ రవి, బత్తిని లింగయ్య,బిక్కి లక్ష్మయ్య, బండపల్లి సాయిలు,వీరమల్ల వెంకన్న, ఇమ్మారెడ్డి లింగారెడ్డి, బండి శేఖర్,మొగుళ్ళ మధుసూదన్,బొల్లిపల్లి ఉపేందర్, పసుల అశోక్ యాదవ్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన రాజ్యమేలుతుంది

మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన రాజ్యమేలు తుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆరోపించారు. ఆదివారం మోత్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తుగ్లక్ పాలన సూచిస్తుందని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను పాతిపెట్టే ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడకుండా నోటికి వచ్చిన రీతిన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేస్తూ అవగాహన రహిత పాలన చేస్తూ ప్రజా సమస్యలను విస్మరించారని, హామీల అమలును మరిచారన్నారు. ప్రభుత్వ, పార్టీ, ప్రజల సమావేశాలలో ముఖ్యమంత్రి తన పాలసీ చెప్పకుండా కేసీఆర్, కేటీఆర్ ను తిట్టుడే సరిపోతుందని, తిట్ల ద్వారానే పబ్బం గడుపుతూ దౌర్భాగ్య పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవులను భర్తీ చేయలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని, 28 సార్లు ఢిల్లీకి పోయిన అధిష్టానం అనుమతి లభించలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఐదు లక్షల కోట్ల అప్పులు చేసిన 11 నర లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులు పెంచారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక లక్ష 50 వేల కోట్ల అప్పులు చేసినప్పటికీ ఎలాంటి పని, అభివృద్ధి జరగలేదన్నారు. ముఖ్యమైన రంగాలపై సమీక్ష లేదన్నారు. మళ్లీ దరఖాస్తులు, వివిధ సాకులతో కాలయాపన చేయడమే తప్ప అమలు చేయడం లేదన్నారు. నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన పనులు ఏమీ లేవని, తమ ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులకే తమ పేర్లు పెట్టుకుని ప్రారంభిస్తున్నారు అని తెలిపారు. ప్రజలు, రైతాంగం కోసం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మోత్కూర్ అడ్డగూడూర్ బిఆర్ఎస్ నాయకులు తీపిరెడ్డి మేఘారెడ్డి, కె.ప్రభాకర్ రెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, పొన్నబోయిన రమేష్,రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి, గజ్జి మల్లేష్, శోభన్ బాబు, మహేంద్ర నాథ్, శ్రీను, సోమల్లు, పిచ్చయ్య, సత్యం గౌడ్, తిరుమలేష్, నాగయ్య, గోవర్ధన్, రాజేష్, తిరుమలేష్, ఇంద్ర జ్యోతి, శైలజ, యాదమ్మ, సైదులు, వెంకటేష్, సైదులు, కళ్యాణ్, రమేష్, బిక్షం, శివ, వెంకటేష్, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్ల శంకుస్థాపన

మోతె, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని మామిళ్ళగూడెం గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరు చేసిన ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 5 లక్షలు మంజూరు చేసిన సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గట్టికొప్పుల వీరరెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మమిళ్లగూడెం గ్రామశాఖ అధ్యక్షులు కొరివి వీరాస్వామి, మాజీ సర్పంచ్ చెరువు పల్లి ఎల్లయ్య, వెంకన్న, సైదులు, దోమల వెంకన్న, గట్టుకోపుల ఎల్లారెడ్డి, వినయ్, అర్వపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

మోతె, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని విభలాపురం మరియు రాంపురం తండ గ్రామలలో రాష్ట్ర మంత్రివర్యులు, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి మంజూరు చేసిన ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్

నూతనకల్, మేజర్‌న్యూస్ : రేపు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు మహా ధర్నాకు విచ్చేయుచున్న సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. రైతు మహా ధర్నాకు కార్యకర్తలు, రైతులు హాజరై విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుగు లోత్ వస్త్రం నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముగుళ్ల వెంకన్న, లింగం పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశపంగు మధు,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతులోతు నాగు నాయక్, వీరు యాదవ్ పాల్గొన్నారు.

## 36ఎల్, 22ఎల్ పరివాహ రైతులు మంత్రికి వినతి అందజేత

మోతె, మేజర్‌న్యూస్ : 36ఎల్, 22ఎల్, మోతె, మునగాల, నడిగూడెం, మోతె మండలాలకు చెందిన రైతులు మండలాల్లో 36ఎల్, 22ఎల్ కెనాల్ ద్వార నీటి సరఫరా జరుగుతుంది, ఇట్టి కెనాల్ ద్వార నీరు దాదాపు 16 నుండి 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి, దాదాపు 20 పిల్ల కాలువలను దాటుకుని మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు నీరు చేరాల్సి ఉంటుంది. 20 పిల్ల కాలువలను దాటుకుని మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు నీరు చేరే పరిస్థితి లేదు. ఈ మూడు మండలాలకు నీరు అందకా రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. కావున అధికారుల పర్యవేక్షణతో మూడు మండలాల రైతులను ఆదుకోగలరని రైతులు, రామచంద్రపురం గ్రామములోని మూసీ బ్యాక్ వాటర్ దగ్గర నుండి ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ అడివేముల తిమ్మాపురం గ్రామము వరకు సుమారుగా 4 కిలోమీటర్లు వాటర్ పంపింగ్ వలన మోతె, మునగాల, నడిగూడెం, మండలాల పరిధిలోని వ్యవసాయ భూములకు నీళ్లు వచ్చే విధంగా చేయాలని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించటాం జరిగింది. మంత్రి స్పందించి మూడు మండలాలకు నీళ్లు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పాల్గొని వినతి పత్రం సమర్పించటం జరిగింది.

## కామ్రేడ్ దొడ్డ నర్సయ్య ఆశయ సాధనకు పునరంకితం కావాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః దొరలు, జమీందారులు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణసాయుధ పోరాటంలో దళకమాండర్‌గా ఉండి పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడిన కామ్రేడ్ దొడ్డ నరసయ్య ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలందరూ పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు పార్టీ కార్యకర్తలను కోరారు.ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ దొడ్డ నర్సయ్య 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువరు సిపిఐ నాయకులు దొడ్డా నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాములు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి,హుజూర్‌నగర్ మొదటి ఎమ్మెల్యేగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు.తెలంగాణ సాయుధపోరాటంలో ఆయన ప్రాణాలకు తెగించి ప్రజల తరపున ఎన్నో పోరాటాలను నిర్వహించారని, ఈ ప్రాంతంలో వేల ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టిన చరిత్ర ఆయనదని అని అన్నారు. ఆయన చూపిన బాటలో మనం ప్రయాణించి కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి, బలోపేతానికి అందరం కృషి చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు గుండు వెంకటేశ్వర్లు,పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరీ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు యల్లావుల రమేష్, దొంతగాని సత్య నారాయణ,జడ శ్రీనివాస్, సిపిఐ పట్టణ నాయకులు మామిడి వెంకయ్య, జడ వెంకన్న,బత్తిన మల్లయ్య, ఈశ్వరాచారి,వెంకయ్య పాల్గొన్నారు.

## దొంగతనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలది కీలకపాత్ర

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః ప్రస్తుత సమాజంలో జరుగుతున్న దొంగతనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలకప్రాత వహిస్తాయని ఎస్ఐ ముత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు అన్నారు.శనివారం రాత్రి మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులోని క్రీడా ప్రాంగణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలపై వార్డు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ముతయ్య మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న దోపిడి దొంగతనాలతో పాటు మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వ్యక్తులను, ఈవ్‌టీజింగ్ చేసేటటువంటి ఈవ్‌టీజర్ లను, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి అటువంటివి జరగకుండా అరికట్టడానికి పోలీసుల కృషితో పాటు సిసి కెమెరాల ఏర్పాటు కూడా ఎంతైనా దోహదం చేస్తుందన్నారు.అనంతరం సంపత్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో దోపిడిలు, దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో భాగంగా వాటిని అరికట్టేందుకు సిసి కెమెరాల ఏర్పాటు ఎంతైన అవసరమన్నారు.మూడవ వార్డు పరిధిలో గల ఎన్జీవోస్‌కాలనీ,చైతన్యనగర్,ఏవిఎన్ అపార్టు మెంట్ ప్రాంతాలలో 20కు పైగా సిసి కెమెరాలు ఎస్ఐ ముత్తయ్య సలహాలు,సూచనల మేరకు వార్డు ప్రజల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.ఒక వార్డులో మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు కృషి చేస్తున్న సంపత్‌రెడ్డిని ఎస్ఐ అభినందించారు. కార్యక్ర మంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఈ నెల 21న బిఆర్ఎస్ మహాధర్నా జయప్రదం చేయండి




## నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేపు కేటిఆర్ రైతు దర్నా సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసం అని మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి.. అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని.. ముఖ్యంగా రైతులను తప్పుడు వాగ్దానాలతో మోసం చేస్తున్నదని, రైతు రుణమాఫీ కేవలం 35 శాతం మందికి మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుందని.. అదే విధంగా రైతు భరోసా కూడా అనేక ఆంక్షలు పెట్టి రూ.15000 ఎకరాకు ఇస్తానని చెప్పి ఇప్పుడు 12000 అని చెబుతుందని అది కేసిఆర్ చేసిన వాగ్దానమని.. రైతులందరికీ 15000 ఎకరాకు రైతు భరోసా ఇస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం నెరవేర్చినట్లు అవుతుందని ..ఇలా అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి.. వ్యతిరేకంగా బిఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తున్నదని మంగళవారం నల్లగొండ గడియారం సెంటర్‌లో ఉదయం 10 గంటలకు కేటిఆర్ తలపెట్టిన రైతు మహాధర్నాకు.. పార్టీలకు అతీతంగా.. రైతులను పెద్ద ఎత్తున సమీకరించాలని... పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో... రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌లు.. చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి మాజీ ఎంపీపీలు కరీం పాషా, నారబోయిన బిక్షం, లోడంగి గోవర్ధన్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, తిప్పర్తి, కనగల్, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు.. పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ మారగోని గణేష్, కో-ఆప్షన్ సభ్యులు కొండూరి సత్య నారాయణ, జమాల్ ఖాద్రి, మెరుగు గోపి, పి.జనార్దన్ రావు కౌకూరి వీరాచారి, రత్నగిరి శ్రీనివాస్ దొడ్డి రమేష్, కంకణాల వెంకట్ రెడ్డి, విరమళ్ళ భాస్కర్, అవినాష్, ఉపేందర్ యాదవ్ కె.ప్రవీణ్ రెడ్డి రాములు ప్రకాష్ శ్యాంసుందర్, బీపంగి కిరణ్ పుట్టకోటయ్య దాసరి వెంకట్ నరేష్, వనపర్తి నాగేశ్వర్ రావు, బడుపుల శంకర్, మాజీ ఎంపీటీసీలు.. పొగాకు గట్టయ్య సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ఉట్కూరు సందీప్ రెడ్డి, మాజీ సర్పంచులు కడారి కృష్ణయ్య నారగోని నరసింహ ఎల్క శ్రీనివాస్ రెడ్డి, అంజమ్మ రామచంద్రు ఎంపల్ల సైదులు.. నల్లబోతు యాదగిరి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్లేష్, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పర్సనబోయిన భార్గవ్, వెంకటరెడ్డి పోతేపాక యాదయ్య శంకర్ గౌడ్ ఆగు శ్రీనివాస్ శిరసాయి కిషన్ సుంకిరెడ్డి చంద్రారెడ్డి, గాలి రాధిక, కంచర్ల విజయ, ముఖ్య, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తగూడెం చిన్న ఏటి కాలువను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మల్కాపురం చెరువులోకి మళ్లించాలి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి చౌటుప్పల్ ఆధ్వర్యంలో రిక్కల నిర్మల నర్సిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వివిధ గ్రామాల రైతుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జలసాధన పోరాట సమితి ప్రొఫెసర్ కట్ట బవంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని చెన్నైటు నుంచి సాగునీటి సాధన కోసం ముక్తకంఠంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. చర్లగూడెం, రాచకొండ లిఫ్ట్ ద్వారా దండు మల్కాపురం చెరువులోకి మళ్లించాలని కోరారు. తొందరపడకుండా ఇంజనీర్ల సలహాలు సూచనలు తెలుసుకొని పోరాటం చేయాలని సూచించారు. దీని తర్వాత మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లలని కోరారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం దగ్గర ఉన్న మైసమ్మ కత్వా నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గతంలో కాలువ నిర్మాణం చేసినప్పటికీ వాటి పనులు అంతరాయం కలిగినయని తెలిపారు. రాచకొండ లిఫ్ట్ ద్వారా అయితే, చర్లగూడెం శివన్న గూడెం ప్రాజెక్టు నుండి అయినా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దండు మల్కాపురం చెరువులోకి మళ్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ గ్రామాల ప్రజలకు పంటల సాగు కోసం నీళ్ల కొరత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖైతాపురం, ఎల్లగిరి, ఎల్లం బావి, కొయ్యలగూడెం, ధర్మోజిగూడెం, డి.నాగారం, పీపల్ పాడ్ రైతులు పాల్గొన్నారు.

# సోమ బ్రహ్మాచారికి అమరశిల్పి జక్కనాచార్య త్వష్ణ బ్రహ్మ అవార్డు ప్రధాన ఉత్సవం

## పలువురు ప్రముఖుల హాజరు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం 18-01-2025 శనివారం రాష్ట్ర కమిటీ పూర్తి కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సందర్భంలో అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్మోహన్, ప్రధాన కార్య దర్శి చెల్లేటి కృష్ణమాచారి, కార్యవర్గ సభ్యులు, ముఖ్యఅతిథి తెలంగాణ తొలి శాసనసభాధిపతి మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి చేతుల మీదుగా ముంజంపల్లి సోమ బ్రహ్మాచారి, అమరశిల్పి జక్కనాచార్య త్వష్టబ్రహ్మ అవార్డు ప్రధాన ఉత్సవం జరిగినది. సోమ బ్రహ్మాచారికి అవార్డును అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో అయోధ్య రాముల వారి పాదాలు తయారు చేసినటువంటి పిట్టంపల్లి రామలింగాచారి, ముంజంపల్లి. మోహనా చారి, ముంజంపల్లి మణి, ముంజంపల్లి శివ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటా

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇప్పిస్తానని తెలిపారు. అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు..గ్రామాల్లో వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తుందని అన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## యాదాద్రిలో భక్తజన సందోహం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం,గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎంపీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న డా॥ కె.లక్ష్మణ్ ఎంపీ రాజ్యసభ వీరు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, వీరికి ఆలయ ఈవో దర్శనం ఏర్పాట్లు గావించి, ఆలయ అర్చకులు వేద మండపంలో వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా అనంతరం ఆలయ ఈవో లడ్డు ప్రసాదం, శ్రీ స్వామివారి ఫోటోను అందజేశారు. వీరి వెంట రచ్చ శ్రీనివాస్, కర్రె ప్రవీణ్, కాదూరి అచ్చయ్య, నరేందర్ తదితరులు ఉన్నారు.

# వచ్చే నెల 5న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న దేశవ్యాపితంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం భువనగిరిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు భాస్కర్, మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చాడని ఏప్రిల్ 01 నుండి దేశంలో అమలులోకి తీసుకువస్తున్నాడని వాటిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లో కార్మికుల పని గంటలు తగ్గించాల్సింది పోయి కార్మికుల పనిగంటలు వారానికి 90 గంటలు ఉండాలనే చర్చలు చేస్తున్నారని పలితంగా కార్మికుడు రోజు 18 గంటలు పనిచేసే యంత్ర ల ఉండాలని కార్పొరేట్ యాజమాన్యాల ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడాలని, కార్మిక చట్టాలను




పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సర కాలంగా దేశవ్యాపితంగా 750 మంది రైతులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడారని గుర్తుచేశారు. నాడు దేశ పార్లమెంట్ సాక్షిగా వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తామని ప్రకటించిన నరేంద్ర మోదీ నేడు ఆ చట్టాలను గెజిట్ రూపంలో, నోటిఫికేషన్ రూపంలో మళ్లీ అమలులోకి తీసుకురావాలని కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఉపాదిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తూ పథకాన్ని పక్కకు పెట్టే కుట్ర చేస్తుందని విమర్శించారు. బిజెపి కార్మిక, రైతు, కూలీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిషన్ మోర్చా అధ్యరంలో పిబ్రవరి 05 న జరిగే దేశవ్యాపిత నిరసన కార్యక్రమాలలో కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గౌరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, బోడ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ

### ప్రయాణికులకు సంక్రాంతి కానుక అందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు

### బస్టాండ్ ఆధునికరణకు 18 కోట్లు మంజూరు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ పట్టింది. దశాబ్దాలకాలంగా బస్టాండ్ ఆధునికరణ కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు సంక్రాంతి కానుకను అందించారు. కోదాడలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ17.95 కోట్లు కేటాయిస్తూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు అనుమతులు మంజూరు చేయిస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేయించారు. అభివృద్ధి ప్రదాతలు, ప్రజా సేవకులు వారి జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు అమ్మ నలమాద ఉత్తమ్ పద్మవతి రెడ్డిల చొరవతో కోదాడ బస్టాండ్ రూపు రేఖలు మారి పోనున్నాయి. సంవత్సరాల తరబడి అభివృద్ధికి నోచుకోక ప్రజలకు సరైన రవాణా వ్యవస్థ, బస్సు సౌకర్యం లేక దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల ఇబ్బందులు అన్ని ఇన్ని కావు, ఆ సమస్యలను తొలగించి



ప్రజలకు ప్రయాణికులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, కార్మికులకు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా రెండు నియోజక వర్గాలతో పాటు అన్ని నియోజకవర్గాలకు ఇతర రాష్ట్రాలకు రవాణా వ్యవస్థ మెరుగుపడేందుకు ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకీకరణ ఎంత ఉపయోగ పడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి : పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదవారు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రజలు హాస్పటల్‌లో అవకాశం లేనివారికి సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా వారికి ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్య కోసం సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఆరోగ్యంపట్ల పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నామన్నారు. అందులో భాగంగా నాలుగు లక్షల ముప్పై వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. చెక్కులు తీసుకున్న వారు సీఎం రేవంత్‌రెడ్డికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని చెక్కులు అందేలా కృషి చేసిన పటేల్ రమేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంమ్మూర్తి, వెలుగు వెంకన్న, షఫీఉల్లా, గట్టు శ్రీను, వల్దాస్ దేవేందర్, అరవింద్‌రెడ్డి, ధరావత్ వెంకన్న, కరుణాకర్, తండు శ్రీను, బైరబోయిన శ్రీనివాస్, యాట వెంకన్న, యాట ఉపేందర్, పిల్లల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సహకారం అభినందనీయం



కోదాడ, మేజర్‌న్యూస్ : వాలీబాల్ క్రీడాకారులకు కోదాడలోని ఓ ప్రైవేట్ కళాశాల వారు అందిస్తున్న సహాయ సహకారం అభినందనీయమని ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్కె బషీరుద్దీన్‌లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కళాశాల వారు అందించిన ఐదువేల విలువగల వాలీ బాల్స్‌ను క్రీడాకారులకు అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్‌కు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జట్టు తరఫున కెప్టెన్ వహించిన తురక సాయి రాజును శ్యామ్. వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రథమ బహుమతి సాధించిన ఎస్ పవిత్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, ఎన్ మై హెూం ఎస్టేట్ మేనేజర్లు చెరుకు అశోక్ విష్ణువర్ధన్ రావు ఎస్సై కె వెంకటేశ్వర్లు ఎస్.కె ఖలీద్ మంద శ్రీనివాసరావు సూర్య నారాయణ రావు పి.కళ్యాణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ రైడింగ్ పై వాహన చోదకులకు అవగాహన సదస్సు

### ట్రాఫిక్ ఎస్సై సాయిరాం




సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం హెచ్చరించారు. ఆదివారం రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా కొత్తబస్టాండ్ వద్ద ట్రిపుల్ రైడింగ్‌పై వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. దీనిని కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. యువత లక్ష్య సాధనవైపు గురి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. వాహనదారులు, పాదాచారులు నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# 21 నుండి 25 వరకు భువనగిరిలో వార్డు సభలు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని వార్డులలో తేదీ 21.01.2025 నుండి 24.01.2025 వరకు వార్డు సభలు నిర్వహించుట గాను షెడ్యూల్ ఖరారు చేయడం అయినది. ఇందుకు గాను ఇట్టి షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడు వార్డు సభలలో పట్టణ ప్రజలందరూ కూడా పాల్గొని తమకు సంబంధించిన రేషన్ కార్డుల వివరములు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన జాబితాను చూసుకోనవల్సిందిగా తెలియజేయడమైంది, ఇట్టి జాబితాలో లేని వారు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, అర్హులైన వారు అందరూ కూడూ తమ అర్జీలను ఇటి వార్డు సభలలో సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది భువనగిరి మున్సిపల్ కమిషనర్ తెలిపినారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు 30 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. లింగారెడ్డిగూడెం నందు గల శుభం గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరయ్యారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం అనంతరం యోగాక్షేమలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. స్వర్గస్తులైన గురువులు, తోటి మిత్రులకు నివాళులర్పించారు. అనంతరం నాటి గురువులు జి.ఆంజనేయులు, బి.అంజయ్య, రంగారావు, ధనుంజయ, ఉషయ్య, గిరిద్వార్‌లను సత్కరించారు. జ్ఞాపికలు అందజేశారు. సహాపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

**కనగల్ :** మండలంలోని జి.యడవల్లి గ్రామంలో యడవల్లి ఉన్నత పాఠశాల



1995-96 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఆలనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒకరినోకరు ఆప్యయంగా పలకరించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతక ముందు కీర్తిశేషులు ప్రదానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఆలనాటి ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, అంజిరెడ్డిలను సన్మానించి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ పగిళ్ళయాదయ్య, ఐతగోని నరేందర్‌గౌడ్, మోహన్‌రెడ్డి, జనర్ధాన్, బొడ్డుపల్లి శంకర్, ఎం.డి ఆసీఫ్, మన్నాన్(బాబ), సుంకిరెడ్డి నర్సిరెడ్డి, శేఖర్‌రెడ్డి, వేంరెడ్డి శేఖర్‌రెడ్డి, స్వర్ణ, రాణీ, పద్మ, వనిజ, సునిత పాల్గోన్నారు.

**భువనగిరి :** క్రమశిక్షణకు, ఏకతకు చిహ్నామైన శ్రీవాణి విద్యాలయంలో విద్యను



అభ్యసించడం విద్యార్థులకు ఎంతో గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం భువనగిరి పట్టణం శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో శ్రీ వాణి విద్యాలయం 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీ వాణి విద్యాలయం స్వర్ణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రార్ధనతో మొదలైన ఈ ఉత్సవాలు సాయంత్రం వరకు జాతీయగీతంతో ముగింపు జరిగింది. వివిధ హోదాల్లో పనిచేసిన విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన నాటి, నేటి ఉపాధ్యాయులను, సిబ్బందిని, ఆయాలను ఘనంగా సన్మానించారు. శ్రీవాణి విద్యాలయం ఏర్పాటుచేసిన ఫౌండర్ కమిటీ సభ్యులతో పాటు నేటి అభివృద్ధి కమిటీ వారికి జ్ఞాపికలతో సత్కరించారు. సుమారు 1500పైగా మంది విద్యార్థులు పాల్గొని గ్రూపులతో ఫోటోలు దిగారు. చిన్ననాడు ఆడుకున్న గోటీలు, గిల్లి దండ, నుండి క్రికెట్ ఆధునిక క్రీడల ఎగ్జిబిషన్ను పలువురిని ఆకట్టుకుంది. దృశ్య రూపకాలు పాటలతో, నృత్యాలతో ఆద్యాంతం సభా ప్రాంగణం మారుమోగిపోయింది. స్కూల్లో చేసిన సభా కార్యక్రమంతో పాటు సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు. జూనియర్లను సీనియర్లను ఒకరినోకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాల తెలుగు మీడియం నుండి ఆంగ్ల భాష మీడియంలోకి దిన దిన అభివృద్ధి చెందాలని కోరుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అందులో భాగంగా పాఠశాలకు నగదును అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వక్తలు, పూర్వ విద్యార్థులు నిర్వాహకులు పడమటి జగన్ మోహన్ రెడ్డి, దొంత లక్ష్మణ్, మంచాల శ్యాం, గంజి రమేష్, కాచం రాము, పొద్దుటూరి నాగేందర్, బెలిదే గణేష్, కొలుపుల వివేకానంద, లక్కిరెడ్డి పూర్ణచందర్, శ్రీవాణి, శిరీష బాలాంబల్, సరిత, శారద, లలిత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

## – బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి



రాజపేట, మేజర్‌న్యూస్ : రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ.15వేలు ఇవ్వకుండా మోసం చేస్తూ రైతు వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్ నిలిచిపోయిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు భరోసా, రుణమాఫీ అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని రుణమాఫీ అమలు కాక, పంట పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులకు ఒక గుంట, రెండు గుంటలు, ఉన్న రైతులు రైతు భరోసా ద్వారా 300 రూపాయల లబ్ధి చేరుతుందని అలా కాకుండా ఒక ఎకరం లోపు ఉన్న రైతులను వ్యవసాయ కూలీలుగా గుర్తించి వారందరికీ రూ.12వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో గొలుసు కట్టు చెరువులు నింపి, ఒక్క రాజపేట మండలానికి మాత్రం సాగునీరు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. గతంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ జగదేవ్‌పూర్ ఓటి ద్వారా రాజపేట మండలానికి తన సొంత నిధులతో కాల్వ తవ్వించి సాగునీరు అందించి రైతుల కాళ్లు కడుగుతానని చెప్పి ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చ లేదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజపేటకు సాగునీరు అందించాలని ఇక్కడి ప్రాంత రైతులు జేఏసీగా ఏర్పడి చేస్తున్న నిరాహార దీక్షకు అనుమతులు లేవని దీక్ష శిబిరాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కెసిఆర్ రైతు బాంధవుడిగా నిలిస్తే.. రైతుబంధు నిలిపేసి సీఎం రేవంత్ రెడ్డి రైతుల పాలిట శాపంగా మారారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ జెడ్పిటిసి గోపాల్ గౌడ్, రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, సీనియర్ నాయకులు సంధిలా భాస్కర్ గౌడ్, బెడిదే వీరేశం, చింతల రాజు పాల్గొన్నారు.

# సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## – సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలు జరగకుండా కాలయాపన చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్మారక భవన్‌లోజరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మ కంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిని లేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు, రైతుభరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని వాటిని అమలు చేయకుండా సర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 26న రేషన్‌కార్డులు అందిస్తామని ప్రకటించి గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వే నిర్వహించడం జరుగుతుందని ఈ సర్వేలలో గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులకు వచ్చినటువంటి రేషన్‌కార్డు లిస్టు ఏ ప్రాతిపదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. ప్రజలకు అనేక వాగ్ధానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన సిపిఎం నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మీలు పాల్గొన్నారు.

# రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న విధానాలకు నిరసనగా ఈ నెల 21న నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే రైతు మహాధర్నా కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ మండల, గ్రామశాఖల అధ్యక్షులు, యూత్ సభ్యులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో ఆయన కోరారు.

# నేడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాక

కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ అభివృద్ది పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి రోడ్లు భవనాలు, సీనిమాఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రానున్నట్లు జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అద్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలన్నారు.

# నిరుపేదలకు చేసిన సేవయే చిరకాలం ఉంటుంది

## – వాసవిక్లబ్ అంతర్జాతీయ కార్యదర్శి సూర్యప్రకాష్

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్: నిరుపేదలకు చేసిన సేవయే చిరకాలం ఉంటుందని వాసవిక్లబ్ జాతీయ కార్యదర్శి బోడ సాయిసూర్యప్రకాష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సోమప్ప దేవాలయంలో నిర్వహించిన వాసవి క్యాబినెట్ టిఆర్ఎసి, ఆర్ఎస్, ఐపిసి, డిఐ, డిపివో, డిసి, వాసవిక్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గవర్నర్ రాచకొండ విజయలక్ష్మీతో కలిసి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు విశిష్ఠ సేవలందిస్తూ సేవా కార్యక్రమాల్లో వాసవిక్లబ్ ముందు వరుసలో ఉంటుందన్నారు. వాసవిక్లబ్ క్యాబినెట్ టీమ్, క్లబ్‌ల కార్యవర్గాలు క్రమశిక్షణతో ప్రణాళికబద్దంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సంవత్సరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బాలికలకు సైకిళ్ల పంపిణీ, కవలందరిని గుర్తించి వినూత్న కార్యక్రమం, గిన్నిస్‌బుక్ రికార్డుల్లో నమోదయ్యే విధంగా బెల్లూన్ల ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి వందరోజుల పాటు ప్రతిరోజు ఒక మొక్క నాటే విధంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో సుమారు 5 కోట్లతో బాలికల సంరక్షణ కోసం భవన నిర్మాణం జరుగుతున్నట్లు వెల్లడించారు. త్వరలో స్వర్ణగిరి మంధిరంలో 108 మందికి షష్ఠి పూర్తి కార్యక్రమాన్ని, స్వయం ఉపాధి పథకం కింద 30 రోజుల శిక్షణ ఇచ్చి రూ.50వేల ఆర్థిక సహాయం చేయనున్నట్లు తెలిపారు. పెండింగ్ ఉన్న వాసవిక్లబ్ సురక్ష పథకం రూ.20 కోట్లను మే నెలలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వాసవిక్లబ్ క్యాబినెట్ టీమ్‌తో పాటు సుమారు 31 వాసవిక్లబ్‌లు ప్రమాణస్వీకారం చేశాయి. సమావేశంలో బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శబరినాథ్, కోటగిరి రామకృష్ణ, వంగవీటి గురుమూర్తి, రాచర్ల కమలాకర్, గరిణె అరుణకుమారి, కందిబండ శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి, వీరవల్లి శ్రీలత, కొత్త లక్ష్మణ్, గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీప్రసన్న, ఈగ శ్రీనివాసరావు, గరిణె జ్యోతి, చెరుకు కవిత, చిత్తనూరి సత్యనారాయణ పాల్గొన్నారు.



### కష్టపడి పని చేసే కార్యకర్తలకు కాంగ్రెస్‌లో

# ఉత్తమ్ పద్మావతిలతోనే గుర్తింపు

### మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ పద్మావతిలతోనే గుర్తింపు లభిస్తుందని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా నియమితులైన వేపూరి తిరుపతమ్మ సుధీర్, షేక్ బషీర్‌లకు ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరము కలిసి కోదాడ వ్యవసాయ మార్కెట్ను అభివృద్ధి చేసుకుందామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిల ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న అనుభవంతో నూతన చైర్మన్ వైస్ చైర్మన్‌లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు నాయకులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్ షేక్ బషీర్‌లు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తామన్నారు. తమకు పదవి కేటాయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి, సహకరించిన సీనియర్ నాయకులకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.కే.జబ్బార్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, లారీ అసోసియేషన నాయకులు రామినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఒంటి పులి వెంకటేష్, చింతలపాటి శ్రీనివాస్, రావెళ్ళ కృష్ణారావు, నలజాల శ్రీనివాస్, చందు నాగేశ్వరరావు, మందలపు శేషు, నెమ్మాది దేవమని ప్రకాష్ బాబు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి రమా శ్రీనివాస్, కోళ్ల ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కర్రీ శివ సుబ్బారావు, ఖదీర్, కాజా, కాంగ్రెస్ నాయకులు వేమూరి విద్యాసాగర్, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, చింత బాబు మాదిగ, కాజా గౌడ్, గంధం పాండు, బొలిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక గ్రూప్ ద్వారా ఉచిత పుస్తకాల పంపిణీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సైనిక గ్రూప్ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. రాజనీకర్ చేతుల మీదుగా పేద,మధ్యతరగతి కుటుంబం నుండి స్టేట్,సెంట్రల్ పోలీస్ ఉద్యోగాల కోసం నిజాయితీగా కష్టపడి చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సలహాలు,సూచనలు ఇస్తూ బాగా కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలి. ఇంకొందరికి చేయుతగా,ఆదర్శంగా నిలవాలి అని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న సైనిక గ్రూప్ ఫౌండర్స్ వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ ఫౌండర్, కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్, ఎస్ఐ ఫైజల్, ఎస్ఐ విజయ, ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్‌సి జహంగీర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

### బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా వేములవాడ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిఅమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి లడ్డుప్రసాదం అందజేశారు. వీరి వెంట బలరాం, కుమార్ ఉన్నారు.

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడి పై

# హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి కిరణ్ మాదిగ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ నిన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగపై మాలమహానాడు జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్న పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలు ఓ ప్రధాన పత్రిక ఆధారంగా ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 30 సంవత్సరాలుగా సామాజిక న్యాయం కోసం సమాన పంపిణీ రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, ఎస్సీ వర్గీకరణకు అన్ని ప్రభుత్వాలు, అన్ని కమీషన్లు, వివిధ రాజకీయ, వామపక్ష పార్టీలు సమస్త పౌర సమాజం, మేధావి వర్గం, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ అగ్రకులాలు సైతం వర్గీకరణను సమర్థిస్తూ మద్దతిస్తున్న తీరును గర్విందదగ్గ పోరాట స్ఫూర్తికి, నిలువెత్తు నిదర్శనం అభినవ అంబేద్కర్ అయిన మందకృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ ప్రకటించిన రామ్మూర్తిపై తక్షణమే అత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి స్వార్థదుర్మార్గులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చివ్వెంల మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరపంగి లింగస్వామి మాదిగ, జిల్లా నాయకులు భాషపంగ వీరు, మండల అధికార ప్రతినిధి ములుగురు సునీల్, ఎంఎస్పీ మండల ఉపాధ్యక్షులు మొండికత్తి జానకిరాములు, ఉపాధ్యక్షుడు బుచ్చిబాబు, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు సిరపంగి నవీన్, గోపీచంద్, మొండికత్తి మనోజ్, సామేలు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట రూరల్ :** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ నిన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగపై మాలమహానాడు జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్న పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలు ఓ ప్రధాన పత్రిక ఆధారంగా ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 30 సంవత్సరాలుగా సామాజిక న్యాయం కోసం సమాన పంపిణీ రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, ఎస్సీ వర్గీకరణకు అన్ని ప్రభుత్వాలు, అన్ని కమీషన్లు, వివిధ రాజకీయ, వామపక్ష పార్టీలు సమస్త పౌర సమాజం, మేధావి వర్గం, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ అగ్రకులాలు సైతం వర్గీకరణను సమర్థిస్తూ మద్దతిస్తున్న తీరును గర్వించదగ్గ పోరాట స్ఫూర్తికి, నిలువెత్తు నిదర్శనం అభినవ అంబేద్కర్ అయిన మందకృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ ప్రకటించిన రామ్మూర్తిపై తక్షణమే అత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి స్వార్థదుర్మార్గులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధాల సంఘాల సమన్వయ కర్త చింతలపాటి చిన్నశ్రీరాములు మాదిగ, సూర్యాపేట నియోజక వర్గ కోఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి మాదిగ, సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి ములకలపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కాటపల్లి సందీప్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరపంగి లింగస్వామి మాదిగ, ములుగురు రాజు మాదిగ, బొజ్జ వెంకన్న మాదిగ, మేడి కృష్ణ మాదిగ, కొంగల సతీష్ మాదిగ, చెరుకుపలిల కిరణ్ మాదిగ, సిరిపంగి నవీన్ మాదిగ, పంతం లింగయ్య, దైద శ్రీను మాదిగ, మొరిగిరి సునీల్, బుచ్చిబాబు, గోపీచంద్, మైఖేల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందించాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందించాలని చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషపంగు సునీల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చివ్వెంల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని ఎన్నికల ముందు ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో కొంతమందికి రేషన్‌కార్డులు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రజలందరికి రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. చైతన్య యువజన మండలి కార్యదర్శి కొలికపంగు వాసు మాట్లాడుతూ గ్రామసభల్లో తీర్మానం చేసిన అర్హులైన అందరికి ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా రేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. కొంత మందికి ఇచ్చి మళ్లీ కొత్త దరఖాస్తు చేసుకోమనడం అనేది సరికాదన్నారు. ఈ సమావేశంలో ఉప్పల మల్లయ్య, వీరబోయిన వెంకన్న, నల్లగొండ లింగయ్య, సన్నీ, సిద్దు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పూర్వ నాయకుల ఆత్మీయ సమ్మేళనం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ పూర్వ నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలోని కొత్తబస్టాండ్ ఆవరణలో జరిగింది. సమావేశంలో బిజెపి కోసం ఆనాడు 1980 నుండి పనిచేసిన నాయకులు బిజెపి పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని వక్తలు అన్నారు. బిజెపి దేశంలో రెండు సీట్ల నుండి 303 సీట్లకు పెరిగిందంటే కార్యకర్తల కష్టం ఉందన్నారు. పార్టీ కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీని వీడకుండా ఇప్పటికి కష్టపడుతున్నారని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనం అంటే అప్యాయతగా అందరిని కలుపుకోపోవడమేనని అన్నారు. కార్యక్రమంలో అనంతు గురవయ్యగౌడ్, అంబటి నాగేశ్వరరావు, నంద్యాల వెంకటరెడ్డి, కొప్పుల రాంరెడ్డి, ధేనుమకొండ రామరాజు, గంధం శావయ్య, పూర్ణచందర్‌రావు, వెన్నెం సురేష్, కిరణ్ పాల్గొన్నారు.

# సంఘాలను బలోపేతం కోసం కార్మికులు ఐక్యంగా ఉండాలి

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : సంఘాలను బలోపేతం కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలలో పాల్గొనాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో ఏఐటియుసి ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన టిప్పర్ లారీ డ్రైవర్లు 100 మందిని ఏఐటియుసి సంఘంలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసింది చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉండాలని కోరారు. ఏఐటియుసి సాధించిన 42 కార్మిక చట్టాలను నరేంద్రమోదీ ప్రభుత్వం సవరణల పేరుతో రదుద చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. సింగరేణి కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను నిర్వీర్యం చేసి కార్మికుల పొట్టకొట్టేందుకు కార్మిక చట్టాలను రద్దు చేయాలనే ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. కార్పోరేట్ సంస్థలు, ఆదాని, అంబాని సంస్థల బాగు కోసం కార్మిక చట్టాల సవరణలు చేయడంతో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటియుసి పోరాట ఫలితమే కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి సినియర్ నాయకులు ఎండి జానిమియాను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటియుసి ప్రాంతీయ గౌరవ అధ్యక్షులు చామల అశోక్ కుమార్, ఎండి జానిమియా, గాలి కృష్ణ, తాళ్ల సైదులు, టిప్పర్ లారీ డ్రైవర్స్ నరేష్, నాగరాజు, లింగస్వామి, యాదగిరి, కృష్ణ, పాషా, బ్రహ్మచారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కేటీఆర్ పాల్గొనే ధర్నా స్థలాన్ని పరిశీలించిన కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మంగళవారం ఉదయం 10 గంటల నుండి నల్లగొండ గడియారం సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరుకానున్న రైతు మహాధర్నా ఏర్పాట్లను పార్టీ ముఖ్య నాయకులు, పట్టణ వన్ టౌన్, టూ టౌన్, సిఐలతో కలిసి పరిశీలిస్తున్న నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ కో-ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రీ, పేర్ల అశోక్ తదితరులు వెంట ఉన్నారు.

# రైతు భరోసా సర్వేను పరిశీలించిన తహసిల్దార్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను తహసిల్దార్ దేశ నాయక్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ ఏవో ఉమాశ్రీ, ఏఈఓ పృద్వి, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుడికి అప్పగింత

## ఎస్ఐ సంపత్



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : పైలాన్ కాలనీకి చెందిన నాట్కో విశ్రాంత ఉద్యోగి అయిన శ్రీను తన కుటుంబంతో కలిసి విజయ్ విహార్ నందు గల క్యాంటీన్‌కి వెళ్లి భోజనం చేసి ఇంటికి వెళ్లి చూసుకోగా తన మొబైల్ ఫోన్ మిస్ అయినట్టుగా గమనించి ఎంత వెతికినా కనిపించకపోవడంతో విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి ఫిర్యాదు పై స్పందించిన విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ వెంటనే కానిస్టేబుల్ సతీష్ రెడ్డితో కలసి సాంకేతికత సహాయంతో మొబైల్ ఫోన్ ట్రేస్ చేసి బాధితుడికి అందజేయడం జరిగింది. ఫిర్యాదు అందిన వెంటనే త్వరితగతిన స్పందించి తన మొబైల్ ట్రేస్ చేసి అప్పగించిన విజయపురి టౌన్ పోలీస్ సిబ్బందికి బాధితుడు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# కంటి సమస్యల వల్ల ఏ ఒక్కరూ బాదపడవద్దు

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- మునుగోడులో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : కంటి సమస్యల వల్ల ఏ ఒక్కరూ బాదపడవద్దనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తన వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫినిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుచూపు మెరుగయ్యేంత వరకు లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని 7 మండలాలు రెండు మున్సిపాలిటీలలో ప్రతి నెల ఒకటి చొప్పున ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉంటాయి అన్నారు. మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ పీడత నియోజకవర్గమని ఫ్లోరైడ్‌తో పాటు కంటి సమస్యలు ఎక్కువని కంటి సమస్య వల్ల సొంత పని చేసుకోలేక ఇక్కడ ప్రజల కృంగిపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారికి ఉచితంగా వైద్యం అందించి ఉచితంగా ఆపరేషన్లు చేయించి కనుచూపు మెరుగయ్యేంతవరకు విడతల వారీగా డాక్టర్లతో సమీక్ష చేయించి మందులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఏడు మండలాలు, మున్సిపాలిటీలు కలుపుకొని ప్రతి నెల ఒక ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించేలా 9 నెలలు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలలో కంటి సమస్యలు ఉన్నవాళ్లు చూయించుకోవాలని నియోజకవర్గం ప్రజలను కోరారు. సామాజిక సేవ చేస్తున్న శంకర కంటి ఆసుపత్రికి ఫీనిక్స్ ఫౌండేషన్‌కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు,రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణం అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అద్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, నియోజకవర్గ మాజీ ప్రజప్రతినిధులు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



పాలకవీడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జాన్‌పహాడ్ దర్గాలో పాలకవీడు సూర్య మండల రిపోర్టర్ షేక్ సైనావలీ సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభు త్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు వెలికితీయడంలో, వాస్తవమైన వార్తలు వ్రాయడంలో సూర్య దినపత్రిక ముందంజలో ఉందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, మాజీ జడ్‌పిటిసి మోతీలాల్‌నాయక్,మాజీ ఎంపిపి గోపాల్‌నాయక్, జాన్‌పహాడ్ దర్గా ముజావర్ సయ్యద్ జాని బాబా, షేక్ షరీఫ్,బెల్లంకొండ నరసింహారావు పాల్గొన్నారు.

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి నేటి దినపత్రిక సూర్య అని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడంలో ముందున్న పత్రిక సూర్య అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను వేరువేరుగా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలను పరిష్కరించడంలో సూర్య దినపత్రిక ముందుంటుందని అన్నారు. సూర్య దినపత్రిక యాజమాన్యానికి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు సూర్య దినపత్రిక నిత్యం అండగా ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య ప్రతినిధులు ఎల్లప్పుడూ ముందడుగు వేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ప్రతినిధులు గుర్రం యాదగిరి గౌడ్,పల్లా సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గౌడ సంఘం అధ్యక్షుడు బూడిద మల్లయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,బంటు క్రాంతి కుమార్, మాజీ ఎంపీపీ భూరెడ్డి సంజీవరెడ్డి, జిల్లా నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, బద్దం ప్రశాంత్ రెడ్డి, బండపల్లి శ్రీను, బండపల్లి చందు, సామ ఉపేందర్ రెడ్డి, సురేందర్, నకిరేకంటి మధు, గణేష్, ఎల్లయ్య, ఎన్ఎస్‌యుఐ కోఆర్డినేటర్ మరికంటి అశోక్, బుల్లేష్, కందుకూరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



